ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:12.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఈరోజు కొత్త ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో మరణించారు.
2. ఆయన మృతదేహాన్ని ఎల్లుండి కొత్త ఢిల్లీలోని గోల్ మార్కెట్ వద్ద గల గోపాలన్ భవన్ లో ప్రజల సందర్శనార్థం ఉంచుతారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం కొత్త ఢిల్లీలో పౌర విమానయాన రెండవ ఆసియా-పసిఫిక్ మంత్రుల సదస్సులో పాల్గొంటున్నారు.
4. భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను ఎదుర్కోవడానికి సంబంధించి నీతి ఆయోగ్ నిపుణుల బృందం నివేదికను విడుదల చేసింది.

**SITARAM YECHURI:**

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఈరోజు కొత్త ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీతారాం ఏచూరి గత కొన్ని రోజులుగా వెంటిలేటర్ పై ఉన్నారు.

**ADDITION SITHARAM YECHURI:**

ఏచూరి మూడు దశాబ్దాలుగా సీపీఎం అత్యున్నత నిర్ణయాధికార సంస్థ పొలిట్‌బ్యూరోలో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుండి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పని చేశారు . ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాల , జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం లో చదువుకున్నారు . ఏచూరి తన రాజకీయ జీవితాన్ని SFI తో ప్రారంభించి 1975లో CPIMలో చేరారు.

## REV SITARAM YECHURY

ఎల్లుండి ఏచూరి పార్థివదేహాన్ని కొత్త ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఎ.కె. గోపాలన్ భవన్లో ఉంచుతారని తెలిపింది. ప్రజల సందర్శనా ర్థం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంచుతారు . తదనంతరం , ఆయన కోరిక మేరకు మృతదేహాన్ని AIIMS కి తీసుకువెళ్లి, వైద్య పరిశోధన కోసం విరాళంగా ఇస్తారు.

**PREZ-YECHURI:**

సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము ఒక సందేశం ఇస్తూ... తొలుత విద్యార్థి నాయకుడిగా , ఆ తర్వాత జాతీయ రాజకీయ నాయకుడిగా , పార్లమెంటేరియన్‌గా సీతారాం ఏచూరి తనదైన ప్రభావం చూపారని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఏచూరి కుటుంబ సభ్యులకు, సహచరులకు ఆమె సంతాపం తెలిపారు.

## PM- YECHURY

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఏచూరి వామపక్షాలకు దిక్సూచిగా వ్యవహరించారని, రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేశారని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ప్రతిభావంతమైన పార్లమెంటేరియన్‌గా కూడా ముద్ర వేశారని నరేంద్రమోదీ తెలిపారు. ఏచూరి కుటుంబ సభ్యులు, అభిమానులకు ఆయన తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

**AP CM YECHURI:**

సీతారాం ఏచూరి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సిపిఎం దిగ్గజ నేత ఏచూరి భారత రాజకీయాల్లో మహోన్నత వ్యక్తిగా నిలిచారని అభివర్ణించారు. జాతీయ సమస్యల పట్ల అంకితభావం , మేధో శక్తిని కనబరిచి దేశం పట్ల తన అపారమైన గౌరవాన్ని చాటిచెప్పారని అన్నారు . అట్టడుగు స్థాయి వ్యక్తులతో మమేకం అయి సమర్థుడైన నాయకుడిగా ఖ్యాతి గడించారని చంద్రబాబు నాయుడు గుర్తు

చేశారు. ఏచూరి కుటుంబ సభ్యులకు, సహచరులకు, అనుచరులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.

**<u>YECHURI TG CM, EX CM:</u>**

కమ్యూనిస్టు అగ్రనేత సీతారాం ఏచూరి మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . కార్మికవర్గం కోసం సీతారాం ఏచూరి చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్న ఆయన - భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని ముఖ్యమంత్రి అన్నారు. సీతారాం ఏచూరి మృతి పట్ల – బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఏచూరి మృతి శ్రామిక శక్తికి , లౌకిక వాదానికి తీరని లోటని ఆయన ఒక సందేశంలో పేర్కొన్నారు.

**MSL**

## EVE PM - ASIA PACIFIC CONFERENCE

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం కొత్త ఢిల్లీలోని భారత్ మండపంలో పౌర విమానయానానికి సంబంధించిన రెండవ ఆసియా-పసిఫిక్ మంత్రుల సదస్సు లో పాల్గొంటున్నారు. అన్ని సభ్య దేశాలు "ఢిల్లీ డిక్లరేషన్"ను ఆమోదించినట్లు ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రకటిస్తారు. ఢిల్లీ డిక్లరేషన్ అనేది ఈ ప్రాంతం విమానయాన రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్లేందుకు ఉద్దేశించిన కార్యాచరణ ప్రణాళిక . పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు నిన్న కొత్త ఢిల్లీలో ఈ సదస్సును ప్రారంభించారు. పౌర విమానయానానికి సంబంధించిన ఆసియా-పసిఫిక్ మంత్రుల మహాసభ కు రామ్మోహన్ నాయుడు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. 2035 నాటికి 3.5 బిలియన్ల వార్షిక ప్రయాణీకులకు వసతి కల్పించేందుకు ఆసియా-పసిఫిక్ ఏవియేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 2025 నాటికి పౌర విమానాయరంగ కార్మిక శక్తి లో మహిళల భాగస్వామ్యాన్ని 25 శాతానికి పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి తెలిపారు.

NSD

## NITI AAYOG-PANDEMIC REPORT

"భవిష్యత్తు మహమ్మారుల సన్నద్ధత, అత్యవసర స్పందన ఒక కార్యాచరణ " అనే పేరుతో నీతి ఆయోగ్ నిపుణుల బృందం నివేదికను విడుదల చేసింది. భవిష్యత్తులో ఏదైనా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి గాని మహమ్మారి గాని సంభవిస్తే అందుకోసం సం సిద్ధం కావడానికి , వేగవంతమైన ప్రతిస్పందన వ్యవస్థను కలిగి ఉండటానికి దేశం కోసం కార్యాచరణ ప్రణాళికను అందించడం ఈ నివేదిక మౌళిక లక్ష్యం . కాగా, కోవిడ్-19 అనుభవం నుండి నేర్చుకుని , భవిష్యత్తులో వచ్చే మహమ్మారిలను ఎదుర్కోవడానికి ఒక కార్యాచరణను సిద్ధం చేయడానికి నీతి ఆయోగ్ నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ప్రబలమైన నిర్వహణకు మొదటి 100 రోజులలోపు స్పందించడం చాలా కీలకమని నిపుణుల బృందం పేర్కొంది.

NSD

**<u>GLOBAL BIO – INDIA:</u>**

భారతదేశం బయోటెక్నాలజీ ఆధారిత బయో- విప్లవ పథకాలను ప్రారంభిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా . జితేంద్ర సింగ్ అన్నారు. ఈరోజు కొత్త ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన గ్లోబల్ బయో-ఇండియా 2024 సదస్సులో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ... ఒకప్పుడు పాశ్చాత్య దేశాల్లో ఐటీ విప్లవం ఎ టువంటి ప్రభావం చూపిందో, అదే ప్రభావాన్ని భారత్ పై జీవ విప్లవం చూపగలదని అన్నారు. మంత్రిత్వ శాఖలు , రాష్ట్ర ప్రభుత్వాలు, స్టార్టప్‌లు, పరిశోధకులు, బయో-క్లస్టర్లు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ సంస్థలు, విధాన రూపకర్తలు , పరిశ్రమల ప్రముఖులతో సహా వివిధ సంస్థలు వ్యాపార సంబంధాలు పటిష్ట పరుచుకునేందుకు ఒక వేదికగా కూడా ఇది ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు.

**NSD**

**<u>PM-PARALYMPICS:</u>**

పారిస్ పారాలింపిక్స్ లో పాల్గొన్న భారత బృందంతో ప్రధా నమంత్రి నరేంద్రమోదీ ఈరోజు సంభాషించారు. ప్రతిష్టాత్మకమైన ఈ క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన వారిని , పాల్గొన్న వారిని మోదీ అభినందించారు. ఈ క్రీడల్లో ఏడు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, పదమూడు కాంస్య పతకాలతో 29 పతకాలను గెలుచుకోవడం ద్వారా భారతదేశం పారాలింపిక్స్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందన్నారు. కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవియా , భారత పారాలింపిక్ కమిటీ అధ్యక్షుడు దేవేంద్ర ఝఝరియా కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**NOMINATIONS:**

వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు ప్రకటించే పద్మ అవార్డులు-2025 కోసం నామినేషన్లు, సిఫార్సులు ఈనెల 15 వరకు స్వీకరిస్తారు. ఈ ఏడాది మే 1 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్లు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ WWW.awards.gov.in లో ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరి స్తారు. సిఫార్సుల్లో అన్ని వివరాలు నమోదు చేయవలసి ఉంటుంది. అవార్డుకు అర్హులైన వారి ప్రత్యేకమైన, అసాధారణమైన విజయాలు లేదా సేవలను వివరించవలసి ఉంటుంది . వారికి సంబంధించిన సమాచారాన్ని గరిష్ఠంగా 800 పదాల లో వివరించాలి.

**NSD**

**AYUSH:**

ఆయుష్ మంత్రిత్వ శాఖ తన మూడవ విడత ప్రత్యేక కార్యక్రమం కింద - పదమూడు వందల కంటే ఎక్కువ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించింది. పని ప్రదేశాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, నిర్వహించడం లక్ష్యంగా ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది పార్లమెంటు సభ్యుల నుండి 33 సూచనలు , 18 పార్లమెంటరీ హామీలు , 187 ప్రజా ఫిర్యాదుల అప్పీళ్లతో సహా పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యలను కూడా పరిష్కరించింది.

**NSD**

**REV SITARAM YECHURY**

CPI(M) General Secretary Sitaram Yechury passed away today after a prolonged illness. The 72-year-old veteran leader breathed his last at the All India Institute of Medical Sciences, New Delhi. He had been on respiratory support over the past few days. A statement from CPI(M) said that, on Saturday, the body of Mr. Yechury will be kept at the party headquarters, A.K. Gopalan Bhavan, Gole Market, New Delhi, for public viewing and paying homage between 11 AM and 3 PM. Subsequently, the body of Mr. Yechury will be taken to the All India Institute of Medical Sciences (AIIMS), where it will be donated for medical research as per his wishes.

**PREZ-YECHURY**

President Droupadi Murmu has expressed grief at the demise of CPI (M) General Secretary Sitaram Yechury. In a social media post, the President said that, first as a student leader and then in national politics and as a parliamentarian, Sitaram Yechury had a distinct and influential voice. President Murmu said, though a committed ideologue, Mr. Yechury won friends across party lines. She expressed condolences to the family and colleagues of Mr. Yechury.

**<><>ANUPAM/1731 HRS**

**PM- YECHURY**

Prime Minister Narendra Modi has expressed grief at the demise of CPI(M) General Secretary Sitaram Yechury. in a social media post, Mr Modi said that Mr Yechury was a leading light of the Left and was known for his ability to connect across the political spectrum. Mr Modi added that he also made a mark as an effective Parliamentarian. The Prime Minister said, his thoughts are with Mr Yechury's family and admirers in this sad hour.

**<><> Anand 1826 HRS**

**AP CM-SITARAM YECHURY**

Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu expressed deep sorrow over the passing of veteran CPI-M leader, Sitaram Yechury. In a heartfelt message, the Chief Minister described Yechury as a towering figure in Indian politics who earned immense respect through his dedication and intellectual approach to national issues. Naidu acknowledged Yechury’s ability to connect with people at the grassroots level and noted his influential role in political debates, which garnered recognition beyond party lines. Offering his condolences, the Chief Minister extended his sympathies to Yechury’s family, comrades, and followers. He

prayed for peace to the departed soul.

**<><><>ALLU MURALI/VIJAYAWADA/MAIL/1651 HRS**

**EVE PM - ASIA PACIFIC CONFERENCE**

Prime Minister Narendra Modi is currently attending the second Asia-Pacific Ministerial Conference on Civil Aviation at Bharat Mandapam in New Delhi. The Prime Minister will proclaim the adoption of the "Delhi Declaration," by all the member states. The Delhi Declaration is a visionary roadmap to elevate the region's aviation sector to new heights. Civil Aviation Minister Rammohan Naidu inaugurated the conference in New Delhi yesterday. Mr. Naidu was elected Chairman of the Asia-Pacific Ministerial Conference on Civil Aviation. He called for strategic investments in Asia-Pacific aviation infrastructure to accommodate 3.5 billion annual passengers by 2035. He emphasized that India aims to increase women's participation in the aviation workforce to 25 percent by 2025.

**<><>ANUPAM/1754 HRS**

**NITI AAYOG-PANDEMIC REPORT**

NITI Aayog released an Expert Group report titled "Future Pandemic Preparedness and Emergency Response: A Framework for Action." The primary focus of the report is to provide a blueprint for the country to prepare for any future public health emergency or pandemic and to have a rapid response system in place. Learning from the experience of COVID-19, NITI Aayog had constituted an expert group to prepare a framework to tackle future pandemics. The expert group has stated that responding within the first 100 days of an outbreak is crucial for effective management. The group has provided an action plan that outlines a detailed roadmap for preparedness and implementation. The report indicates the steps on how the outbreak can be tracked, tested, treated, and managed through a well-developed framework.

**RAJIV RANJAN - MONSOON MEET**

Fisheries, Animal Husbandry and Dairying Minister, Rajiv Ranjan Singh will chair the Monsoon Meet for Animal Husbandry and Dairy Sector tomorrow in Bhubaneswar, Odisha. The Ministry of Fisheries, Animal Husbandry and Dairying said that the objective of the Monsoon Meet is to draw out the expectations of States and Union Territories to create a

convergence framework. The framework will be used for effective programme implementation at the ground level, reviewing the progress of schemes, and discussing outcomes and mid-course corrections. Several major announcements and various activities will also be launched under the Department of Animal Husbandry and Dairying's "100 days Action plan" at the Monsoon Meet.

**NOMINATIONS:**Nominations or recommendations for Padma Awards-2025, which will be announced on Republic Day 2025, are open till the 15th of this month. The process commenced on 1st May this year. Nominations will only be received online on the Rashtriya Puraskar Portal (https://awards.gov.in). The recommendations should contain all relevant details, bringing out the distinguished and exceptional achievements or service of the person recommended in her or his field or discipline. A citation in narrative form of maximum 800 words should also be mentioned.

**PM-PARALYMPICS:**Prime Minister Narendra Modi today interacted with the Indian contingent that participated in the Paris Paralympics. Modi congratulated the medalists and participants for their performance in the prestigious sporting event. India achieved its best-ever performance in the Paralympics by winning 29 medals, comprising seven gold, nine silver, and thirteen bronze medals. Union Sports Minister Mansukh Mandaviya and President of Paralympic Committee of India Devendra Jhajharia, were present.

**GLOBAL BIO-INDIA:** Union Minister of State for Science and Technology, Dr. Jitendra Singh, today said India is ushering in an exciting time for a biotechnology-based bio-revolution. Addressing the Global Bio-India 2024 at Bharat Mandapam in New Delhi, Dr. Singh said that a bio-revolution could have the same impact for India that IT revolution once had for the Western world. Talking about the Global Bio-India 2024, the Minister said it would serve as a business networking platform for various entities, including ministries, State governments, start-ups, researchers, bio-clusters, investors, international bodies, policymakers, and industry leaders. The Global Bio-India 2024 is a major international congregation of biotechnology stakeholders showcasing India's biotech growth and opportunities to world.

**AYUSH:** The Ayush Ministry has resolved more than one thousand three hundred public grievances under Special Campaign 3.0. The Ministry said that the campaign was aimed at improving and maintaining cleanliness in the workplace. It

also disposed various pending issues including 33 references from Members of Parliament, 18 Parliamentary Assurances and 187 public grievance appeals. The Ministry is now gearing up for the Special Campaign 4.0.